# ప్రజాజ్యోతి

నిజామాబాద్ కామారెడ్డి

బుధవారం | 12 | మార్చి | 2025 | పేజీలు: 4



## యువకుడుపై పోక్సో కేసు నమోదు

నాగిరెడ్డిపేట్,మార్చి11(ప్రజాజ్యోతి) నాగిరెడ్డిపేట మండలంలో లింగంపల్లి గ్రామానికి చెందిన యువకుడిపై ఫోక్సో కేసు నమోదు అయినట్లు ఎస్సై మల్లారెడ్డి తెలిపారు. ఎస్సై తెలిపిన వివరాల ప్రకారం ... ఈనెల 3న పోచారం గ్రామానికి చెందిన మైనర్ బాలిక అపహరణకు గురైందని కేసు నమోదు కావడంతో, మిస్సింగ్ కేసు కింద నమోదు చేసి విచారణ జరుపగా నాగిరెడ్డిపేట మండలంలోనీ లింగంపల్లి గ్రామానికి చెందిన ఓ యువకుడు గత ఏడాదికాలంగా ఇన్ స్టాగ్రాములో మైనర్ బాలికతో పరిచయం పెంచుకొని,ఆ బాలికను మాయమాటలతో లోబర్చుకొని, లైంగిక వేధింపులకు గురించేసినట్లు యువకుడు తన నేరాన్ని అంగీకరించినాడు. ఆ యువకుడిని మంగళవారం సీఐ రవీందర్ నాయక్ సమక్షంలో అరెస్టు చేసి రిమాండ్ పంపినట్లు ఎస్సై మల్లారెడ్డి తెలిపారు.

## ఏఐసీసీ, టిపిసిసి ఎమ్మెల్సీల విషయంలో

# ఆలోచించాలి!

### రామారెడ్డి మాజీ జడ్పీటీసీ, మాజీ జిల్లా పరిషత్ ఫ్లోర్ లీడర్ నా రెడ్డి మోహన్ రెడ్డి



**రామారెడ్డి మార్చ్ 11 (ప్రజా జ్యోతి)** న్యాయం కోసం మనం అన్నింటినీ కలిసి కట్టుగా నిలబడాలి.మేము మీతో ఉన్నాము, షబ్బీర్ సహాబ్, గొప్ప నాయకుడు, కాంగ్రెస్ అధిష్టాన సంధానకర్త మల్లికార్జున కరిగే కి, రాహుల్ గాంధీ కి, మీనాక్షి నటరాజన్ కి, తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కి, కెసి వేణుగోపాల్ కి, టిపిసిసి ప్రెసిడెంట్ బొమ్మ మహేశ్ కుమార్ గౌడ్ కి, మీ నిర్ణయం కాంగ్రెస్ కార్యకర్తల గుండె పగిలేలా చేసింది. నేను ఒక కార్యకర్తగా మీకు విజ్ఞప్తి చేస్తున్నాను. మొహమ్మద్ షబ్బీర్ అలీ కరోనా సమయంలో ఎనలేని సేవ చేయడం జరిగింది. మొహమ్మద్ షబ్బీర్ అలీ వంటి గొప్ప నాయకుడికి మీరు ఎంఎల్సి పదవిని ఇవ్వకపోవడం చాలా విచారకరం.45 సంవత్సరాలుగా పార్టీకి విధేయుడైన ప్రజా నాయకుడికి మీరు ఇచ్చిన గౌరవం ఇదేనా..? అతను గెలిచిన కామారెడ్డి సీటును ఎన్నుకున్న వెంటనే రెవంత్ రెడ్డికి ఇచ్చారు. నిజామాబాద్‌లో, 15 రోజుల ముందు టికెట్ ఇచ్చినప్పటికీ, జనాదరణ కారణంగా అతను స్వల్ప తేడాతో ఓడిపోయాడు. ఇంత గొప్ప కాంగ్రెస్ నాయకుడికి సంబంధించి మళ్ళీ ఆలోచించాలని మరియు సరైన నిర్ణయం తీసుకోవాలని మిమ్మల్ని అభ్యర్థిస్తున్నాను. కాంగ్రెస్ పార్టీలో యూత్ కాంగ్రెస్ ఉన్నప్పుడు నుండి పనిచేస్తున్నారు.కాంగ్రెస్ పార్టీ ఒక సంవత్సరం మూడు నెలల క్రితం తెలంగాణలో ప్రభుత్వం ఏర్పాటు చేసింది. అయితే, అసెంబ్లీ మరియు పార్లమెంట్ ఎన్నికల్లో ముస్లిం మైనారిటీల పూర్తి మద్దతు ఉన్నప్పటికీ, ఇప్పటి వరకు ఏ ముస్లిం మైనారిటీ నేతకూ మంత్రి పదవి ఇవ్వబడలేదు. ఇప్పుడు కార్పొరేషన్, మునిసిపాలిటీ, స్థానిక సంస్థల ఎన్నికలు సమీపిస్తున్న నేపథ్యంలో,

..మిగతా 2లో



## పోలీస్ స్టేషన్‌కు వచ్చే ఫిర్యాదుల పట్ల తక్షణమే

# చర్యలు తీసుకోవాలి

### ఎస్పీ రాజేష్ చంద్ర

**కామారెడ్డి ప్రజా జ్యోతి ప్రతినిధి మార్చి 11.** పోలీస్ స్టేషన్ కు వచ్చే ఫిర్యాదుల పట్ల తక్షణమే స్పందించి వారికి న్యాయం చేయాలని జిల్లా ఎస్పీ రాజేష్ చంద్ర ఆదేశించారు. జిల్లా ఎస్పీగా బాధ్యతలు స్వీకరించిన ఆయన మంగళవారం భిక్కనూరు పోలీస్ స్టేషన్ ను విజిట్ చేశారు. ఈ సందర్భంగా ఆయనకు పోలీస్ ఆఫీసర్లు పుష్పగుచ్చం అందజేసి స్వాగతించారు. అనంతరం ఆయన ఎస్ఐ కార్యాలయంలోని రిసెప్షన్ తోపాటు, కార్యాలయంలోని ఛాంబర్ లను పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. లా అండ్ ఆర్డర్ మెయింటెన్ చేయాలని సూచించారు. కార్యాలయంలో పనిచేసే ప్రతి ఒక్కరూ సమయానికి అనుగుణంగా డ్యూటీ లు చేయాలని, శాంతిభద్రతల పరిరక్షణకు ప్రతి ఒక్కరూ సహకరించే విధంగా చూడాలని సూచించారు. స్టేషన్ సిబ్బందిని కొత్త ఎస్పీకి పరిచయం చేశారు. ఆయన వెంట భిక్కనూరు సీఐ సంపత్ కుమార్, ఎస్ ఐ డి ఆంజనేయులు ఉన్నారు.

## మున్సిపల్ కార్యాలయం ముందు

# ఎమ్మార్పీఎస్ నిరాసన దీక్ష



**కామారెడ్డి ప్రజాజ్యోతి ప్రతినిధి మార్చి 11.** కామారెడ్డి జిల్లా కేంద్రంలోని మున్సిపల్ కార్యాలయం ముందు ఎమ్మార్పీఎస్ , మాదిగ రిజర్వేషన్ పోరాట సమితి, ఎమ్మార్పీఎస్ మరియు అనుబంధ సంఘాల ఆధ్వర్యంలో కామారెడ్డి జిల్లా కేంద్రంలోని ఎమ్మార్పీఎస్ నిరసన దీక్ష చేపట్టడం జరిగింది. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నిండు శాసనసభలో మాదిగలకు ఇచ్చిన మాట నిలబెట్టుకోవాలని ఎస్సీ వర్గీకరణ చట్టం వచ్చే వరకు ఎలాంటి నియమాకాలను చేపట్టకూడదని గ్రూప్1, గ్రూప్2, గ్రూప్ 3పరీక్ష ఫలితాలను ప్రకటించడానికి ఖండిస్తూ ఫలితాలను నిలిపివేయాలని డిమాండ్ చేస్తూ నిరసన దీక్ష కొనసాగించడం జరిగింది,ఈసందర్భంగా ఎమ్మార్పీఎస్ జిల్లా మహిళా అధ్యక్షురాలు లక్ష్మి, మాదిగ రిజర్వేషన్ పోరాట సమితి రాష్ట్ర ఉపాధ్యక్షులు భాగయ్య, గన్నారం అల్లూరి తొంట సాయిలు మాట్లాడారు కామారెడ్డి జిల్లా కేంద్రంలోని మున్సిపల్ కార్యాలయం ముందు పద్మశ్రీ మందకృష్ణ మాదిగ ఆదేశాల మేరకు కామారెడ్డిలో నిరసన దీక్షలు కొనసాగుతున్నాయని, ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నిండు అసెంబ్లీ సాక్షిగా ఇచ్చిన మాటలు నిలబెట్టుకోవాలని అప్పటివరకు గ్రూప్ 1 గ్రూప్ 2 గ్రూప్ 3 ఫలితాలను నిలిపివేయాలని డిమాండ్ చేస్తూ నిరసన తెలుపడం జరిగిందని తెలిపారు. ఇచ్చిన మాట సీఎం రేవంత్ రెడ్డి నిలబెట్టుకోని వెంటనే వర్గీకరణ చేయాలని తెలిపారు. ఈదీక్షలో ఎమ్మార్పీఎస్ సీనియర్ నాయకులు కొత్తోల్ల యాదగిరి, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కంతి పద్మారావు, నాగిరెడ్డిపేట మండలం అధ్యక్షులు తొంట సాయిలు,గన్నారం అల్లూరి,గణేష్, సంగమేశ్వర్ , బీఎస్పీ పార్టీ సీనియర్ ఎర్ర శివరాజ్ , లింగం, శ్రీకాంత్ పాల్గొన్నారు.

# విద్యార్థులకు నాణ్యమైన భోజనం, విద్య అందించాలి





## మండలప్రత్యేక అధికారి కిషన్

ప్రజా జ్యోతి జుక్కల్ ఆర్సీ మార్చి 11 విద్యార్థులకు నాణ్యమైన భోజనం, విద్య అందించాలని పెద్ద కొడపగల్ మండల ప్రత్యేక అధికారి కిషన్ అన్నారు. శుక్రవారం మండల కేంద్రంలోని బాలికల గురుకుల పాఠశాల,జూనియర్ కళాశాలలో ఆకస్మికంగా తనిఖీ చేశారు. అనంతరం పాఠశాలను తనిఖీ చేసి, విద్యార్థులకు అందిస్తున్న భోజనాన్ని పరిశీలించారు. డైనింగ్ హాల్ కు వెళ్లి, విద్యార్థులకు అందిస్తున్న భోజనం పై ఆరా తీశారు. పాఠశాలలో ఉన్న సమస్యలపై ప్రిన్సిపాల్ సునీతకు అడిగి తెలుసుకున్నారు. అనంతరం విద్యార్థులకు నాణ్యమైన భోజనం అందించాలని,ఉపాధ్యాయులు సమయపాలన పాటించాలని సూచించారు. విద్యార్థులతో కలిసి భోజనం చేసి ముచ్చటించారు.వార్షిక పరీక్షలకు సన్నద్ధం కావాలని, గత సంవత్సరం ఉత్తీర్ణత శాతం వివరాలు అడిగి తెలుసుకున్నారు. ఈ సంవత్సరం కూడా ఉత్తీర్ణత శాతం సాధించాలని సూచించాడు. పరీక్షలో విద్యార్థులు ఒత్తిడికిలోని కాకుండా చూడాలని సూచించాడు. కార్యక్రమంలో తహసీల్దార్ దశరథ్,ప్రిన్సిపాల్ సునీత,ఎంపిడిఓ లక్ష్మికాంత్ రెడ్డి , కార్యదర్శి శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

# కాలభైరవ ఆలయంలో ప్రత్యేక సింధూర పూజలు

రామారెడ్డి మార్చ్ 11 (ప్రజా జ్యోతి) రామారెడ్డి మండల కేంద్రంలోని ఇరు గ్రామాలు ఈసన్నపల్లి, రామారెడ్డి, లో కొలువై ఉన్న దక్షిణ కాశీగా పిలువబడుతూ భక్తులకు కొలిచిన వారికి కొంగు బంగారం గా మహా పుణ్యక్షేత్రం శ్రీ కాలభైరవ స్వామి ఆలయంలో స్వామివారికి సింధూర పూజలు పురస్కరించుకొని అధిక సంఖ్యలో భక్తులు స్వామివారి సేవకు పాత్రులు అవడం వలన ఆలయ సిబ్బంది. భక్తులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా స్వామి వారిని పూలమాలతో అలంకరించి ప్రత్యేక పూజలను జరిపించారు. భక్తులకు అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఆలయ ఈవో ప్రభు గుప్తా, జూనియర్ అసిస్టెంట్ లక్ష్మణ్, ఆఫీస్ సబార్డినేటర్ నాగరాజు, భాను సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.







## రామాలయ పునర్నిర్మాణానికి భారీ విరాళం అందజేత

రెంజల్, మార్చ్ 11(ప్రజాజ్యోతి): రెంజల్ మండలంలోని సాటాపూర్ గ్రామంలో ఇటీవల పునర్మిస్తున్న రామాలయానికి సాటాపూర్ గ్రామానికి చెందిన అంజయ్య అనే వ్యక్తి యాభై ఒక్క వేల రూపాయల విరాళం అందజేశారు. ఈ సందర్భంగా ఆలయ కమిటీ చైర్మన్ మాట్లాడుతూ సాటాపూర్ గ్రామంలో ఇటీవల పూన నిర్మిస్తున్న రామాలయానికి 51,000 రూపాయల విరాళం అందజేసిన అంజయ్య అనే వ్యక్తికి సాటాపూర్ గ్రామ ప్రజల తరఫున ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేశారు.ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ చైర్మన్ నితిన్, గ్రామ పెద్దలు చంద్రశేఖర్,గంగారం కురుమ సాయిలు, ప్రేమ్ కుమార్,సంతోష్,సురేష్, సాయిలు,తదితరులు పాల్గొన్నారు.

## విరాట్ కోహ్లీ క్రికెట్ సరిగా ఆడలేదని విద్యార్థి ఆత్మహత్య



కామారెడ్డి ప్రజాజ్యోతి ప్రతినిధి మార్చి 11. ఇటీవల దుబాయిలో న్యూజిలాండ్, ఇండియాతో జరిగిన ఛాంపియన్ ట్రోఫీ క్రికెట్ ఫైనల్ మ్యాచ్ లో విరాట్ కోహ్లీ సరిగా ఆడలేదని మనస్థాపం చెందిన పదో తరగతి చదివే క్రికెట్ ప్రేమికుడు ఉరేసుకొని ఆత్మహత్యకు పాల్పడ్డాడు.ఈ సంఘటన కామారెడ్డి జిల్లా గర్గుల్ గ్రామంలో మంగళవారం చోటుచేసుకుంది. గ్రామస్తుల కథనం మేరకు వివరాలు ఇలా ఉన్నాయి. కామారెడ్డి మండలం గర్గుల్ గ్రామంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో పదో తరగతి చదువుతున్న పల్లపు శరత్ కుమార్ (16) అనే విద్యార్థికి క్రికెట్ అంటే అభిమానం ఎక్కువ. క్రికెట్ మీద ఉన్న అభిమానంతో అతను ఇటీవల జిల్లా జట్టు తరఫున అండర్ 16 విభాగంలో హైదరాబాద్ లో జరిగిన క్రికెట్ మ్యాచ్ లో కూడా ఆడి గెలుపొంది వచ్చినట్లుగా తెలిపారు. ఛాంపియన్ ట్రోఫీ ఇండియా గెలిచినప్పటికీ ఫైనల్ మ్యాచ్ లో మాత్రం విరాట్ కోహ్లీ కేవలం ఒకే ఒక్క పరుగు చేయడంతో మనస్థాపం చెంది గత మూడు రోజులుగా తనలోనే తాను కుమిలిపోతూ ఉన్నాడని తెలిపారు. కాగా కుటుంబీకులు మాత్రం శరత్ కుమార్ గత కొద్ది రోజులుగా కడుపు నొప్పితో బాధపడుతుండేవాడని, ఆ బాధ భరించలేక ఇంట్లో ఎవరూ లేని సమయంలో ఉరేసుకుని ఆత్మహత్య పాల్పడినట్లు ఫిర్యాదు చేసినట్లు దేవునిపల్లి ఎస్సై రాజు తెలిపారు.

## ఎల్లారెడ్డి ఎక్సైజ్ కార్యాలయానికి తనిఖీ

### ఉమ్మడి జిల్లా ఎక్సైజ్ శాఖ డిప్యూటి కమిషనర్ వి. సోమిరెడ్డి



ఎల్లారెడ్డి మార్చి -11( ప్రజా జ్యోతి) ఎల్లారెడ్డి ఎక్సైజ్ కార్యాలయాన్ని తనిఖీ చేసిన ఉమ్మడి నిజామాబాద్ జిల్లా ఎక్సైజ్ శాఖ డిప్యూటి కమిషనర్ వి. సోమిరెడ్డి , 2006 నుంచి ఇప్పటి వరకు జరిగిన, నమోదైన కేసులను దస్త్రాలను తనిఖీ చేసి అన్ని సక్రమంగా ఉండటం పట్ల సంతృప్తి వ్యక్తం చేశారు. మత్తు పదార్థాల రవాణా, గంజాయి పట్ల ఉక్కు పాదం మోపాలని ఎక్సైజ్ సీఐ, ఎస్ఐ సిబ్బందికి సూచించారు. గుడుంబా నిలువలు లేకుండా చూడాలని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో ఎక్సైజ్ శాఖ డిప్యూటీ కమిషనర్ వి.సోమిరెడ్డి, స్థానిక ఎక్సైజ్ సీఐ ఎండి.షాఖీర్ అహ్మద్, ఎస్ఐ జగన్ మోహన్, హెడ్ కానిస్టేబుల్ పెంటయ్య, జూనియర్ అసిస్టెంట్ లు జనార్ధన్, ఆనంద్, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.



### ఏఐసీసీ, టిపిసిసి ఎమ్మెల్సీల

# విషయంలో ఆలోచించాలి!

మొదటి పేజీ తరువాయి...

పార్టీ ప్రతి వర్గం, ముఖ్యంగా ముస్లిం మైనారిటీల మద్దతును కాపాడుకోవడం ఎంతో అవసరం.ప్రభుత్వం సమర్థవంతంగా పని చేయడం, మైనారిటీల సమస్యలను పరిష్కరించడం కోసం,మొహమ్మద్ అలి షబ్బీర్ వంటి సీనియర్ నాయకుడిని ఎమ్మెల్సీగా నియమించి, కీలకమైన శాఖ బాధ్యతలు అప్పగించాల్సింది. దశాబ్దాల అనుభవం, పరిపాలనా నైపుణ్యం, పార్టీ పట్ల అపారమైన నిబద్ధత ముస్లిం సమాజంతో బలమైన అనుబంధం ఉంది. అంతేకాక, పార్టీలో ముస్లిం మైనారిటీల ము-ఖచిత్రం.అతనికి బాధ్యతలు అప్పగిస్తే, మైనారిటీల సమస్యలు సులభంగా పరిష్కరించబడటమే కాకుండా, ప్రభుత్వం మరింత సమర్థంగా పనిచేయగలదు. అలాగే, ముస్లిం మైనారిటీల్లో పార్టీ పట్ల విశ్వాసం పెరిగి, భవిష్యత్తు ఎన్నికల్లో మరింత బలమైన మద్దతు లభించనుంది.ప్రజలకు గొప్ప సేవ చేశారు.అలాంటి నాయకులను నిర్లక్ష్యం చేస్తే, రాబోయే రోజుల్లో పార్టీ చాలా ఇబ్బందిని ఎదుర్కొంటుందని నేను భావిస్తున్నాను. ఇప్పటికైనా మించిపోయింది ఏమీ లేదు.పార్టీ పునరాలోచించి షబ్బీర్ అలీ ని ఎమ్మెల్సీ చేసి, తెలంగాణ మంత్రివర్గంలో వర్గంలో చోటు కల్పించాలని ఐసీసీసి, టీపీసీసీ డిమాండ్ చేయడం జరిగింది.



## సీసీ కెమెరాలు ఏర్పాటు చేయించాలి

### ఏఎస్పీ చైతన్య రెడ్డి

కామారెడ్డి ప్రజాజ్యోతి ప్రతినిధి మార్చి 11. గ్రామాల్లో సీసీ కెమెరాలు ఏర్పాటు చేయించే విధంగా చర్యలు తీసుకోవాలని కామారెడ్డి అడిషనల్ ఎస్పీ బొక్క చైతన్య రెడ్డి సూచించారు. మంగళవారం నాడు ఆమె భిక్కనూరు పోలీస్ స్టేషన్ ను సందర్శించి పెండింగ్ ఫైళ్లను పరిశీలించారు. స్టేషన్ పరిధిలోని గ్రామాల పోలీస్ ఆఫీసర్లతో మాట్లాడి సీసీ కెమెరాలు ఎక్కడెక్కడ ఉన్నాయో వివరాలు అడిగి తెలుసుకున్నారు. సీసీ కెమెరాలు లేని చోట, వెంటనే కెమెరాలు ఏర్పాటు చేయించే విధంగా చర్యలు తీసుకోవాలన్నారు. దొంగతనాలు జరగకుండా రాత్రివేళ పెట్రోలింగ్ ను ముమ్మరం చేయాలని, రోడ్డు ప్రమాదాలు జరగకుండా చర్యలు తీసుకోవాలని సూచించారు. పెండింగ్ లో ఉన్న కేసు వివరాలు పరిశీలించిన ఆమె, ఆధునిక సాంకేతికతను వినియోగించి కేసులను పరిష్కరించే విధంగా చర్యలు చేపట్టాలని ఆదేశించారు. భిక్కనూరు సీఐ సంపత్ కుమార్, ఎస్ ఐ డి ఆంజనేయులు పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

# ఉపాధి పనుల్లో కూలీల సంఖ్య పెంచాలి





**నాగిరెడ్డిపేట్, మార్చి11(ప్రజాజ్యోతి):** నాగిరెడ్డిపేట్ మండలోని ఆయా గ్రామాల్లో జరుగుతున్న ఉపాధిహామీ పనుల్లో కూలీల సంఖ్యను పెంచాలని ఎంపీడీవో ప్రభాకర్ చారి తెలిపారు. మంగళవారం మండలంలోని మల్తుమ్మెద గ్రామంలో జరుగుతున్న ఉపాధి హామీ పనులను సందర్శించి పరిశీలించారు ఎండలు తీవ్రంగా ఉన్నాయని కూలీలకు కనీస వసతులు కల్పించి జాగ్రత్తలు తీసుకోవాలని పంచాయతీ కార్యదర్శులకు సూచించారు. అనంతరం మండల కేంద్రంలోని మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో ఆయా గ్రామాల పంచాయతీ కార్యదర్శులతో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఉపాధి పనులను ఉదయం పూట చేపట్టాలని ఎండలు ముదురుతున్న నేపథ్యంలో కూలీలకు ఎలాంటి ఇబ్బందులు కలుగకుండా జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. అంతే కాకుండా కూలీల సంఖ్యను పెంచి ఎక్కువ మందికి పనులు కల్పించాలని ఆదేశించారు. పంచాయతి కార్యదర్శులు ప్రతి రోజు నిర్ణీత సమయంలో గా డీఎస్ఆర్ పూర్తి చేయాలని, గ్రామాల్లో తాగునీటి ఎద్దడి ఏర్పడకుండా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు.

### ఫార్మేషన్ రోడ్డు పనుల పరిశీలన

మాల్తుమ్మెద గ్రామ శివారులో ఉపాధి హామీ పథకం ద్వారా వేస్తున్న ఫార్మేషన్ రోడ్డు పనులను మంగళవారం ఎంపీడీవో ప్రభాకర్ చారి సందర్శించి పరిశీలించారు. రోడ్డు పనులు నిబంధనల మేరకు చేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో పంచాయతి కార్యదర్శులు, క్షేత్ర సహాయకులు టీ ఏ పాల్గొన్నారు.

### రాష్ట్రాల్లో కులమత విభేదాలు లేకుండా

# అందరూ కలిసి ఉండాలి

### దళిత బహుజన ఫ్రంట్ రాష్ట్ర నాయకులు తలారి ప్రభాకర్

**కామారెడ్డి ప్రజాజ్యోతి ప్రతినిధి మార్చి 11.** రాష్ట్రాల్లోని ప్రజలందరూ కుల మతాల విభాగాలు లేకుండా కలిసి జీవించాలని దళిత బహుజన ఫ్రంట్ రాష్ట్ర నాయకులు తలారి ప్రభాకర్ అన్నారు. మంగళవారం కామారెడ్డి జిల్లా కేంద్రంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ తెలుగు రాష్ట్రాల్లో సంచాలను సృష్టించిన పెరుమల ప్రణయ్ హత్య కేసులో సోమవారం నల్గొండ జిల్లా కోర్ట్ ఒకరికి ఉరిశిక్ష విధించడం, మిగతా వారికి జీవిత ఖైదీ విధించడం జరిగిందనీ, ఇకనుంచి అయినా రాష్ట్రాల్లో కులమత విభేదాలు లేకుండా అందరూ సమాన హక్కులతో కలిసి పోరాటాలు చేయాలన్నారు. న్యాయంగా తీర్పునిచ్చిన కోర్టుకు, రాష్ట్ర ప్రభుత్వానికి ధన్యవాదాలు తెలుపుతున్నామన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా నాయకులు హరీష్, నరసయ్య, కమల్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.





### కామారెడ్డి ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో ఎంబీఏ, ఎంసీఏ కోర్సులను ప్రవేశపెట్టాలి

**రాష్ట్ర ఉన్నత విద్యా మండలి చైర్మన్ కలిసిన విద్యార్థి సేన నాయకులు**

**కామారెడ్డి ప్రజాజ్యోతి ప్రతినిధి మార్చి 11.** విద్యార్థి సేన ఆధ్వర్యంలో కామారెడ్డి ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో ఎంబీఏ, ఎంసీఏ కోర్సులను ప్రవేశపెట్టాలని రాష్ట్ర ఉన్నత విద్యా మండలి చైర్మన్ ప్రొఫెసర్ వి.బాల కిష్ట రెడ్డి కి సోమవారం హైదరాబాద్ లో విద్యార్థి సేన ఆధ్వర్యంలో వినతి పత్రం సమర్పించారు. ఈ సందర్భంగా విద్యార్థి సేన జిల్లా అధ్యక్షుడు కొత్మీర్కర్ వినయ్ కుమార్ మాట్లాడుతూ కామారెడ్డి జిల్లా కేంద్రంలో ఈ కోర్సులు అందుబాటులో లేకపోవడం వలన విద్యార్థులు ఇతర నగరాలకు లేదా దూర ప్రాంతాలకు వెళ్లాల్సి వస్తుందని, దీనితో పేద విద్యార్థులకు చదువుకోవాలంటే వారి కుటుంబం పై ఆర్థిక భారం పెరిగిపోతుందని అన్నారు. ఎంబీఏ, ఎంసీఏ కోర్సుల మార్కెట్ లో ఉన్న డిమాండ్‌ను గుర్తిస్తూ, ఈ కోర్సులు విద్యార్థులకు సమర్థవంతమైన ప్రొఫెషనల్ నైపుణ్యాలు అందిస్తాయని, ఇవి వారికి ఉత్తమ ఉపాధి అవకాశాలు కల్పిస్తాయన్నారు. ప్రస్తుత మార్కెట్ లో ఈ కోర్సులు పూర్తి చేసిన వారు మంచి ఉద్యోగ అవకాశాలు ఉన్నాయనీ టెక్నాలజీ, మేనేజ్‌మెంట్, కమ్యూనికేషన్, అనలిటికల్ స్కిల్స్ వంటి నైపుణ్యాలు ఉన్నాయన్నారు. ఈ కోర్సులను కామారెడ్డి జిల్లా కేంద్రంలో అందుబాటులో ఉంచడం వలన ముఖ్యంగా గ్రామీణ ప్రాంతం నుండి వచ్చిన విద్యార్థులకు ఎంతో ప్రయోజనకరమవుతుంది అన్నారు. విద్యార్థుల సమస్యను దృష్టిలో పెట్టుకొని వెంటనే ఎంబీఏ, ఎంసీఏ కోర్సులను ప్రవేశపెట్టాలని కోరారు. ఈ కార్యక్రమంలో విద్యార్థి సేన నాయకులు పవన్, సురేష్, ప్రసాద్, రిషబ్, వంశీ తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా బారెడు పోచమ్మ భవనమెత్తిన ధర్మారం ఆడపడుచులు

**ప్రజా జ్యోతి జుక్కల్ ఆర్సీ మార్చి 11** పిట్లం మండలములోని ధర్మారం గ్రామంలో మంగళవారం గ్రామ పెద్దల సమక్షంలో ఘనంగా బారెడు పోచమ్మ బోనాల పండుగను నిర్వహించారు. ఈ సందర్భంగా అమ్మవారికి ఉదయం నుండి నైవేద్యాలు తీర్థ ప్రసాదాలు సమర్పించి ఘనంగా బోనాలు తీసి అమ్మవారికి మొక్కులను చెల్లించుకున్నారు. రైతులు ఎడ్లబండ్లను,ట్రాక్టర్లను అమ్మవారి చుట్టూ ప్రదక్షిణలు వేశారు. ఈ కార్యక్రమంలో గ్రామ పెద్దలు ఉపాసి మారోతి రావు, రఘునాథ్ రావు, పాండు పాటిల్, వాసారి పెద్ద నారాయణ, పండరి, మేకల మారుతి, హట్కరి హన్మంత్ రావు, కుర్లెపు వెంకట్, మరియు గ్రామ ప్రజలు పెద్దలు ఆడపడుచులు తదితరులు పాల్గొన్నారు.







### అశోక్ నగర్ కాలనీలో 100 కెవిఎ నుండి
## 160 కె.వి.ఏ ట్రాన్స్ఫార్మర్ సామర్థ్యవృద్ధి

**కామారెడ్డి ప్రజాజ్యోతి ప్రతినిధి మార్చి 11.** సమ్మర్ యాక్షన్ ప్లాన్ లో భాగంగా, కామారెడ్డి పట్టణంలోని అశోక్ నగర్ కాలనీలో ఎస్ఎస్ నంబర్ 236 గల ట్రాన్స్ఫార్మర్‌ను 100 కె.వి.ఏ నుండి 160 కె.వి.ఏ కు పెంచారు. ఈ సందర్భంగా ఎస్ ఈ కామారెడ్డి మాట్లాడుతూ, ఈ ట్రాన్స్ఫార్మర్ సామర్థ్యవృద్ధి వల్ల అశోక్ నగర్ కాలనీ వాసులకు మెరుగైన విద్యుత్ సరఫరా అందుబాటులోకి వస్తుందని తెలిపారు. అదనంగా, ఎలాంటి విద్యుత్ సమస్యలు ఎదురైన 1912 నంబర్‌కు కాల్ చేయాలని ప్రజలకు సూచించారు. ఈ కార్యక్రమంలో కామారెడ్డి ఎస్ ఈ, డి ఈ , ఏడిఈ టౌన్, ఆపరేషన్ విభాగం సిబ్బంది పాల్గొన్నారు.

# సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కుల అందజేత





**రామారెడ్డి మార్చి 11 (ప్రజా జ్యోతి)** రామారెడ్డి మండల కేంద్రంలోని అర్హులైన లబ్ధిదారులకు మంగళవారం కాంగ్రెస్ కార్యకర్తలు, సీనియర్ నాయకులు, తదితరులు లబ్ధిదారుల వద్దకు వెళ్లి ప్రభుత్వం అందించే పాతోషికాన్ని చెక్కు రూపేనా లేగల లక్ష్మి 42000/-రూపాయలు, అదేవిధంగా కందుల లింబాద్రి 42000/- రూపాయలను స్థానిక ఎమ్మెల్యే మదన్మోహన్ రావు ఆదేశానుసారం సీనియర్ నాయకులు మండల కాంగ్రెస్ అధ్యక్షుడు గొల్లపల్లి లక్ష్మా గౌడ్, రామారెడ్డి మండల జనరల్ సెక్రెటరీ జెసిబి శేఖర్, ఏఎంసీ డైరెక్టర్ రావుఫ్,దండ బోయిన రవి, బి రంజిత్, రంగు రవీందర్ గౌడ్, ఎర్రోళ్ల పెద్ద స్వామి, నర్సింలు, కురుమ సాయిలు, తదితరులు పాల్గొన్నారు

# మధ్యాహ్న భోజనంను తనిఖీ చేసిన కాంగ్రెస్ నాయకులు

**నాగిరెడ్డిపేట్,మార్చి11(ప్రజాజ్యోతి):** నాగిరెడ్డిపేట మండల కేంద్రంలో గల ఆదర్శ పాఠశాలలో విద్యార్థులకు అందించే మధ్యాహ్న భోజనమును కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు రామచంద్రారెడ్డి ఆధ్వర్యంలో మండల కాంగ్రెస్ నాయకులు మంగళవారం పాఠశాలను సందర్శించి తనిఖీ చేశారు. ఈ సందర్భంగా పాఠశాలలు అందించే మధ్యాహ్న భోజనం నాణ్యతగా లేదని పలు వదంతులు రావడంతో ఆకస్మికంగా ఆదర్శ పాఠశాలను సందర్శించి మధ్యాహ్న భోజనంను తనిఖీ చేసినట్లు ఆయన తెలిపారు.మధ్యాహ్న భోజనం పై పాఠశాలలో ఉన్న విద్యార్థుల అభిప్రాయాలను సేకరించారు. గతంలో ఉన్న నిర్వాహకులు నాణ్యతగా చేయకపోవడం జరిగిందని, ప్రస్తుత నిర్వాహకుడు కొంత మెరుగ్గా భోజనం అందిస్తున్నారని విద్యార్థులు నాయకులకు తెలిపారు. మధ్యాహ్న భోజనమును పాఠశాల ఆవరణలో ఉన్న చెట్ల కింద విద్యార్థులు భోజనం చేస్తున్నారని , పాఠశాలకు సరైన వంటగది,భోజనశాల లేదని వీటిని సమకూర్చేలా చూడాలని పాఠశాల ప్రధానోపాధ్యాయులు రాంప్రసాద్ నాయకులకు తెలిపారు. ఎమ్మెల్యే మదన్ మోహన్ రావు దృష్టికి తీసుకెళ్లి పాఠశాలకు భోజనశాల తో పాటు వంటగదిని కూడా నిర్మించేలా చర్యలు తీసుకుంటామని నాయకులు తెలిపారు. ఈ



కార్యక్రమంలో మండల కాంగ్రెస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ శ్రీనివాస్ రెడ్డి, తాండూర్ సొసైటీ చైర్మన్ ఆకిడి గంగారెడ్డి ,ఎల్లారెడ్డి నియోజకవర్గ యూత్ ఉపాధ్యక్షులు గులాం హుస్సేన్ మండల ఉపాధ్యక్షులు లక్ష్మణ్



ఠాగూర్,మైనారిటీ ప్రెసిడెంట్ ఇమాం నాయకులు నరసింహారెడ్డి,సంజీవులు విట్టల్,ఖలీమ్ తదితర నాయకులు పాల్గొన్నారు.

# పెంచుతున్న మొక్కలకు నీళ్లు పట్టాలి





## అర్డీఓ మన్నే ప్రభాకర్

**ఎల్లారెడ్డి, మార్చి 11, (ప్రజా జ్యోతి)** నర్సరీలో పెంచుతున్న మొక్కలను పంపిణీకి సిద్ధం చేయాలని, ఎల్లారెడ్డి ఆర్డీఓ మన్నె ప్రభాకర్ అన్నారు. మండలంలోని రుద్రారం గ్రామ నర్సరీని , మంగళవారం ఆయన సందర్శించారు. ఈ సందర్భంగా నర్సరీలో పెంచుతున్న మొక్కలకు నీళ్ళు పట్టారు. పిదప ఆయన మాట్లాడుతూ.... రానున్న వేసవిని దృష్టిలో ఉంచుకుని నర్సరీలో పెంచుతున్న మొక్కలను ఎండి పోకుండా ఉదయం, సాయంత్రం రెండు పూటలా నీళ్ళు చల్లాలి అని నిర్వాహకులకు సూచించారు. ప్రజలకు ఉపయోగపడే దానిమ్మ, బొప్పాయి, మునగ తదితర రకాల మొక్కలు వన మహోత్సవానికి రైతులకు, ప్రజలకు పంపిణీ కోసం సిద్ధం చేయాలని అన్నారు. ప్రైమరీ బెడ్స్ ను పరిశీలించారు. మొలకెత్తనీ వాటి స్థానంలో నాణ్యమైన విత్తనాలు వేయాలని నిర్వాహకులకు సూచించారు. అనంతరం, ప్రక్కనే ఉన్న పల్లె ప్రకృతి వనాన్ని సందర్శించారు. ఈ కార్యక్రమంలో ఆర్డీఓ మన్నె ప్రభాకర్ వెంట్, జూనియర్ అసిస్టెంట్ సంగమేశ్వర్ రెడ్డి, పంచాయతీ కార్యదర్శి సిద్దిరాములు, నర్సరీ నిర్వాహకులు, తదితరులు ఉన్నారు.